ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటు వేగవంతం చేయాలి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో పీఎంఎఫ్‌ఎంఈ కింద ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుపై ఏపీఎంఐపీ, డీఆర్డీఏ, బ్యాంకుల అధికారులతో మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పీఎంఎఫ్‌ఎంఈ కింద 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 156 యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటివరకు 77 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి అర్హులకు రుణాలు మంజూరు చేయించాలని ఎల్‌డీఎంను ఆదేశించారు. ఏపీఎంఐపీ, డీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి యూనిట్ల ఏర్పాటులో సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఏపీఎంఐపీ పీడీ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఈడీ శ్రీనివాసులు, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, ఎల్డీఎం రామచంద్రరావు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

తాడాట... గెలుపు బాట

☛ రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న చిచ్చరపిడుగు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో కొందరు విద్యార్థులు తాడాటను సరదాగా నేర్చుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. ఆటలో మంచి నైపుణ్యాలు సాధించి వివిధ రాష్ట్రాల్లో, దేశాల్లో జరిగే పోటీల్లో పాల్గొంటున్నారు. వ్యక్తిగత విభాగంలో ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో సత్తా చాటి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ క్రీడలో పట్టణానికి చెందిన రుషిక్ నాగేష్ దూసుకుపోతున్నాడు.

పతకాలతో రుషిక్

నంద్యాల పట్టణం రెవెన్యూ క్వార్టర్స్‌లో ఉంటున్న నాగరాజు, సువర్ణ దంపతుల కుమారుడు రుషిక్ నాగేష్ 10వ తరగతి చదువుతున్నాడు. కొన్నేళ్ల నుంచి క్రీడల పట్ల మక్కువతో జంప్‌రోప్ క్రీడను ఎంచుకున్నాడు. తల్లిదండ్రులు, పాఠశాల యజమాన్యం సహకారంతో అందులో ప్రతిభ చాటి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నాడు.

సాధించిన విజయాలు..

◆ 2022 మార్చిలో కర్నూలులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు.

◆ కడపలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు.

◆ జులైలో ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

◆ హోసపేటలో జాతీయస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.

◆ నవంబర్‌లో థాయిలాండ్‌లో జరిగిన క్రీడల్లో పాల్గొని ప్రశంసాపత్రాన్ని అందుకున్నాడు.

◆ 2023 ఫిబ్రవరిలో షిర్డీలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో బృందంలో బంగారు పతకం సాధించాడు. అలాగే వ్యక్తిగత విభాగంలో వెండి పతకంతో రాణించాడు.

◆ మధ్యప్రదేశ్‌ని ఉజ్జయినిలో సీనియర్ మీట్‌లో బంగారు పతకం సాధించాడు.

◆ నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు.

◆ సెప్టెంబరులో తెనాలిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాన్ని సాధించాడు.

◆ అక్టోబరులో తెనాలిలో జాతీయ స్థాయి పోటీల్లో బృందంలో వెండి పతకం సంపాదించాడు. వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకాన్ని అందుకున్నాడు.

◆ 2024 జపాన్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో 5వ స్థానంలో నిలిచాడు.

◆ 2025 నేపాల్‌లో జరిగిన సౌత్ ఏషియన్ పోటీల్లో పాల్గొని రెండు వెండి పతకాలు అందుకున్నాడు.

ఒలింపిక్స్‌లో ఆడటమే లక్ష్యం - రుషిక్‌నాగేష్

మాది సాధారణ కుటుంబం. నాకు చదువుతో పాటు క్రీడలంటే ఇష్టం. దీనికి మా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. 10వ తరగతి చదువుతున్నాను. పోటీలకు వెళ్లడానికి డబ్బులు లేని సమయాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయికి ఎంపికైనందుకు ఆనందంగా ఉంది. దాతలు సహకరించి ప్రోత్సహిస్తే ఒలింపిక్స్‌లో రాణించి దేశానికి గుర్తింపు తీసుకొస్తాను.

జోడు రథోత్సవం.. ఆధ్యాత్మిక వైభవం

◆ 21 నుంచి గూళ్యంలో గాదిలింగేశ్వరస్వామి ఉత్సవాలు

హాలహర్వి, న్యూస్‌టుడే: ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల భక్తుల ఇలవేల్పు గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవం నేపథ్యంలో ఈ నెల 21 నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. గురు శిష్యులైన సిద్ధేశ్వర, గాదిలింగేశ్వరస్వామి రథోత్సవం లక్షలాది భక్తజన సందోహం మధ్య నిర్వహించనున్నారు. వందల సంవత్సరాలుగా ఈ జోడు రథోత్సవాలు నిర్వహిస్తున్నారని గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు తెలిపారు. గురువు సిద్ధేశ్వర స్వామికి పరమ భక్తుడైన గాదిలింగేశ్వరస్వామికి నిత్యం మూడు పూజలు జరపడం ఆనవాయితీ. ఈ రథోత్సవం ఐదు రోజుల పాటు జరగనుంది. ఇందులో భాగంగా ఈ నెల 21న ప్రభోత్సవం, 22న జోడు రథోత్సవం, 23న వసంతోత్సవం, 24న ఎద్దుల పరుష, 25న చివరి రోజు బుధవారం స్వామికి ప్రత్యేక పూజలు చేసి జాతర మహోత్సవం ముగియనుంది. జాతర తిలకించేందుకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు.

ఉత్సవాలకు ముస్తాబైన జోడు రథాలు

గాదిలింగేశ్వర స్వామి మూల విరాట్టు

ప్రత్యేక బస్సులు

ఈ నెల 22 నుంచి ఆదోని డిపో నుంచి పదుల సంఖ్యలో ప్రత్యేక బస్సులు నడిపేందుకు అధికారులు సిద్ధమయ్యారని దేవదాయ శాఖ ఈవో రాధకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. దీంతో పాటు కర్ణాటక రాష్ట్రం బళ్లారి, శిరుగుప్ప డిపో పరిధి నుంచి కర్ణాటక ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. కేవలం జాతర రోజే కాకుండా వారం రోజుల పాటు యథావిధిగా బస్సులు తిరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు విన్నవించారు.

● ఆలయ కార్యనిర్వహణాధికారి రాధకృష్ణ మాట్లాడుతూ.. 'ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న జోడు రథోత్సవం పురస్కరించుకొని ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశాం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక వరసలు, భక్తులు ప్రత్యేక పూజలు చేసేందుకు, మొక్కులు చెల్లించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. రథోత్సవం విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరు సహకరించాలి' అని అన్నారు.

● ఎస్సై ఈశ్వరరావు మాట్లాడుతూ.. 'మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే అన్ని సిబ్బందికి పలు విషయాలు సూచించాం. గ్రామస్థులతో పాటు జాతర తిలకించేందుకు వచ్చిన భక్తులు పోలీసులకు సహకరించి విజయంతం అయ్యేందుకు కృషి చేయాలి' అని పేర్కొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసిన భాజపా

■ ప్రతిపక్ష హోదా కావాలనే జగన్ దీనిపై నోరు విప్పరు

■ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శ

ఈనాడు, కర్నూలు : కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసి, దాని స్థానంలో వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తెచ్చి రాష్ట్రాలపై భారం మోపిందని పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల విమర్శించారు. మహాత్మాగాంధీ ఉపాధిహామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 'ఉపాధిహామీ పరిరక్షణ యాత్ర'లో భాగంగా కర్నూలు శివారులోని గార్గేయపురంలో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. కొత్త చట్టం ప్రకారం 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉందన్నారు. అంత భారాన్ని భరించడం రాష్ట్రాలకు కష్టంగా మారుతుందన్నారు. దేశవ్యాప్తంగా కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక పథకాన్ని పూర్తిగా ఎత్తేయాలని భాజపా కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. జీ రామ్ జీ చట్టం గుత్తేదారులకు కార్మికులను సరఫరా చేసేలా ఉందని వివరించారు. ప్రతిపక్ష హోదా కావాలని అడిగే జగన్‌మోహన్‌రెడ్డి దీనిపై నోరు విప్పడం లేదని ధ్వజమెత్తారు. మోదీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ మాత్రమే పోరాటం చేస్తోందని గుర్తుచేశారు. కాంగ్రెస్ చేస్తున్న ఉద్యమానికి ప్రజల నుంచి మద్దతు కావాలని విజ్ఞప్తి చేశారు. ట్రంప్‌తో మోదీ చీకటి ఒప్పందం చేసుకున్నారని పేర్కొన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై సున్నా పన్ను విధిస్తే మన దేశ రైతులు తమ పంట ఉత్పత్తులను ఎక్కడ విక్రయించాలని ప్రశ్నించారు. సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంతో గ్రామాల్లో వలసలు ఆగాయని గుర్తుచేశారు.

గార్గేయపురం సభలో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

చర్చికి రాలేదని వాహనం అడ్డగింత

గార్గేయపురంలో నిర్మాణంలో ఉన్న చర్చికి రావాలని చందు అనే వ్యక్తి షర్మిల వాహనాన్ని అడ్డగించడంతో కాసేపు ఉద్రిక్తత తలెత్తింది. కార్యక్రమం షెడ్యూలులో చర్చికి వెళ్లే అంశం లేకపోవడంతో సభ అనంతరం ఆమె వాహనంపై కర్నూలు వైపు బయలుదేరారు. ఆమె ప్రయాణిస్తున్న వాహనం ముందుకు వెళ్లకుండా చందు అడ్డుగా నిల్చోవడంతో పాటు వాహనాన్ని చేతులతో గట్టిగా కొట్టడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆయన్ను అక్కడి నుంచి పక్కకు తీసుకెళ్లడంతో వివాదం సద్దుమణిగింది.

బాధిత కుటుంబానికి మందకృష్ణ పరామర్శ

తుగ్గలి, న్యూస్‌టుడే: స్వగ్రామంలో హత్యకు గురైన ఎమ్మార్పీఎస్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల రమేశ్ కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు. రమేశ్ హత్య కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్సీలపై దాడులు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, సీఐ పులిశేఖర్, ఎస్సై నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న మందకృష్ణ మాదిగ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాణిజ్య పన్నుల శాఖ
బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా M/s. పవన్ కాటన్ కంపెనీ S.No: 108/A, D.No:17-42-13A1, మాదవరం రోడ్డు, ఆదోని వారు వ్యాపారం నిర్వహించి పన్ను రూపంలో వాణిజ్య పన్నుల శాఖకు బకాయి పడ్డారు. బకాయి వసూలుకు గాను ప్రొప్రైయిటర్ శ్రీ సౌదరీ నీలకంఠప్ప పేరు మీద సర్వే నంబరు 181/19B, ఖాతా నంబర్ 819, నిట్రవట్టి గ్రామము, హాలహర్వి మండలంలో ఉన్న 3.776 ఎకరాల వ్యవసాయ భూమిని 28-02-2026వ తేదీన శనివారం నాడు ఉదయం 11 గంటలకు వేలం వేయుటకు నిశ్చయించడమైనది. భూమి విలువ సుమారు రూ. 10,53,504/- రూపాయలు. ఆసక్తి గలవారు 28-02-2026న పైన కనబరచిన సర్వే నంబరు గల వ్యవసాయ భూమి వద్ద జరిగే వేలం పాటలో పాల్గొని దక్కించుకోవచ్చు. మిగతా విషయాలకు **Dy. AC-III, ఆదోని సర్కిల్** వారిని సంప్రదించవచ్చు.

ఇట్లు: డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్-III
ఆదోని సర్కిల్ (రాష్ట్ర పన్నులు)
Mobile: 79895 72049.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాణిజ్య పన్నుల శాఖ
బహిరంగ వేలం ప్రకటన

DRC- 17 : రిఫరెన్స్ నం.ZD3702260051310 **తేదీ: 18.02.2026**

వాణిజ్య పన్నుల శాఖ వారికి చిన్న తుంబళం నిజాముద్దీన్, S/o C.ఇస్మాయిల్ సాబ్, M/s తుంబళం సానా ట్రేడర్స్ ప్రొప్రైటర్, SR.No. 178 సి/1, బసాపురం రోడ్, ఆదోని- 518301 వారు చెల్లించవలసిన బకాయిల మొత్తం Rs. 42,18,180/- వసూలు చేయుటకు సదరు వ్యక్తులు క్రింద ఆస్తి వేలం ద్వారా అమ్మకానికి ఉంచుతున్నాము.

ఆస్తి వివరాలు: సర్వే నెం. 306/ఎ2, విస్తీర్ణం 4.67 ఎకరాలు, FT సరిహద్దులు: (N): చిన్న తుంబళం షేక్షావలి భూమి (ఎస్) పూజారి లక్ష్మన్న భూమి (E): అలిమోహినుద్ది భూమి (W): మంచాల మౌలా సాబు భూమి.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రకారం మార్కెట్ విలువ Rs. 20,00,000/- వేలం తేదీ: 28.02.2026 (శనివారం), సమయం: మధ్యాహ్నం 3.00 గంటలకు, వేదిక: M/s తుంబళం సానా ట్రేడర్స్ మరిన్ని వివరాల కోసం క్రింద అధికారిని సంప్రదించవచ్చు.

సం/- డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్(ST)-1, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం, ఆదోని సర్కిల్. మొబైల్: 99494 81464

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాణిజ్య పన్నుల శాఖ
బహిరంగ వేలం ప్రకటన

DRC- 17 : రిఫరెన్స్ నం. ZD370226004944E **తేదీ: 18.02.2026**

వాణిజ్య పన్నుల శాఖ వారికి బండికి సన్నప్ప, S/o బండికి ముద్దప్ప, M/s సంగీత కాటన్స్ ప్రొప్రైటర్, 16/68, బసాపురం రోడ్, గౌరమ్మ హోటల్ దగ్గర, ఆదోని, కర్నూలు- 518301. వారు చెల్లించవలసిన బకాయిల మొత్తం Rs. 87,23,670/- వసూలు చేయుటకు సదరు వ్యక్తులు క్రింద ఆస్తి వేలం ద్వారా అమ్మకానికి ఉంచుతున్నాము.

ఆస్తి వివరాలు: 1) 16/54/డి, రెవెన్యూ వార్డ్ నం. 16, పర్వతపురం రోడ్, ఆదోని - 518301.
2) MIG- 214, రెవెన్యూ వార్డ్ నం.1, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆదోని- 518301.
3) 1/MIG/446/b, రెవెన్యూ వార్డ్ నం.1, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆదోని- 518301.
4) 5/390/282/66/A, రెవెన్యూ వార్డ్ నం.5, రాజరాజేశ్వరి నగర్, ఆదోని- 518301.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రకారం మార్కెట్ విలువ Rs. 1,00,00,000 వేలం తేదీ: 28.02.2026 (శనివారం), సమయం: ఉదయం 11.00 గంటలకు, వేదిక: M/s సంగీత కాటన్స్ మరిన్ని వివరాల కోసం క్రింద అధికారిని సంప్రదించవచ్చు.

సం/- డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్(ST)-1, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం, ఆదోని సర్కిల్. మొబైల్: 99494 81464

జేఈఈలో నవోదయం

● ప్రత్యేక శిక్షణతో 33 మంది ప్రతిభ

● సత్తా చాటిన బనవాసి జవహర్ విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్-2026 తొలి సెషన్ ఫలితాల్లో బనవాసి జవహర్ నవోదయ విద్యార్థులు మెరిశారు. ఈ ఏడాది కొత్తగా ఇక్కడ 39 మందికి శిక్షణ ఇచ్చారు. కర్నూలు నవోదయ-సీఈవో-అవంతి (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవంతి) ప్రారంభించిన మొదట ఏడాదిలో ఉత్తమ ఫలితాలు సాధించడం విశేషం. రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. ప్రభుత్వం వీరికి ప్రత్యేకంగా శిక్షణతోపాటు అన్ని వసతులు కల్పించింది. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని సత్తా చాటారు.

విద్యార్థి పేరు : ★
పర్సంటైల్ : %
ప్రాంతం : ✤
లక్ష్యం : ➾

ప్రత్యేక కేంద్రం ఏర్పాటు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బనవాసి జవహర్ నవోదయలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన జేఈఈ మొదటి సెషన్‌లో అజయకుమార్‌రెడ్డి (98.22), శ్రీకుమార్ (98.1), జితేంద్రరెడ్డి (97.74) ప్రతిభ చాటారు. మొత్తం 33 మంది మంచి పర్సంటైల్ తెచ్చుకున్నారని ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. హైదరాబాద్ రీజినల్ స్థాయిలో ఎక్కువమంది ఎంపికవడం కళాశాలకు ఎంతో గర్వకారణమన్నారు.

★ **అజయకుమార్‌రెడ్డి**
% 98.22 ✤ మార్కాపురం
➾ బాంబే ఐఐటీలో సీటు సాధించి సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించడం.

★ **శ్రీకుమార్**
% 98.1
✤ తూర్పు గోదావరి
➾ దిల్లీ ఐఐటీలో సీఎస్‌ఈ చేసి సాఫ్ట్‌వేర్ ఇంజినీరు అవడం..

★ **ఆదిత్య**
% 96.32
✤ విజయనగరం
➾ కేరళలోని ఎన్ఐటీలో చదువుకోవడమే ఆశయం.

★ **జితేంద్రరెడ్డి**
% 97.74
✤ కర్నూలు
➾ జేఈఈ అడ్వాన్స్‌లో ప్రతిభ చాటి బాంబే ఐఐటీలో సీటు సాధించడం..

★ **పేరమ్మ**
% 96.49
✤ ఒంగోలు
➾ జేఈఈ మెయిన్ రెండో విడతకు సిద్ధమవుతున్నా. మద్రాసు ఐఐటీలో చేరడమే లక్ష్యం.

★ **హేమంత్ నాయక్**
% 96.75
✤ కడప
➾ మద్రాసు ఐఐటీలో చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా రాణిస్తా.

డిగ్రీ పరీక్షల్లో 14 మంది డిబార్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ 1వ సెమిస్టర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన 14 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షకు 12,212 మందికి గాను 11,306 మంది విద్యార్థులు హాజరైనట్లు వెల్లడించారు.

డీఎంహెచ్‌వోగా డాక్టర్ కామేశ్వరప్రసాద్



కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా డీఎంహెచ్‌వోగా డాక్టర్ కామేశ్వరప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈయన్ను ఫారిన్ సర్వీసు కింద ఏడాది కాలం పాటు డీఎంహెచ్‌వోగా నియమించారు. గతేడాది అక్టోబరు నుంచి డాక్టర్ భాస్కర్‌రాజు ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వోగా కొనసాగుతున్నారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీల్లో.. చిత్తూరు, కర్నూలు జట్ల విజయం

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్‌జోన్ అండర్-12 అంతర్ జిల్లాల వన్డే క్రికెట్ పోటీల్లో చిత్తూరు, కర్నూలు జట్లు గెలిపొందాయి. కర్నూలు జట్టు సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి సెంచరీ చేశాడు. అలాగే కడప, చిత్తూరు, కర్నూలు క్రీడాకారులు యోగాంజనేయులు, భానువర్షిత్‌రెడ్డి, గోకుల్‌సాయి, ధనుష్, నీలేష్ అర్ధ సెంచరీలు చేసి రాణించారు. వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో మంగళవారం క్రికెట్ పోటీలు జరిగాయి.

చిత్తూరుదే గెలుపు

వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టు 16 పరుగుల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆ జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. జట్టులో గోకుల్ సాయి 95, ధనుష్ 65 పరుగులు చేశారు. 221 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌ను ఆరంభించిన కడప జట్టు 33.3 ఓవర్లలో 203 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో యోగాంజనేయులు 86, భానువర్షిత్‌రెడ్డి 54 పరుగులు చేసినప్పటికీ జట్టును గెలిపించలేకపోయారు. చిత్తూరు బౌలర్లలో పునీత్‌సాయిరెడ్డి 4, భువన్‌సాయి 3 వికెట్లు తీసుకున్నారు.

కర్నూలు జట్టు ఆధిపత్యం


సెంచరీ చేసిన కర్నూలు బ్యాట్స్‌మెన్ గోవర్ధన్‌రెడ్డి

ఈ టోర్నమెంట్‌లో కర్నూలు జట్టు రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. మొదటి మ్యాచ్‌లో చిత్తూరుపై గెలుపొందిన ఆ జట్టు కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లోనూ అనంతపురం జట్టుపై 156 పరుగుల భారీ తేడాతో గెలుపొంది రెండో విజయాన్ని తన ఖాతాలో నమోదు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కర్నూలు జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 35 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 261 పరుగులు చేసింది. జట్టులో గోవర్ధన్‌రెడ్డి 131 పరుగులు, నిలేష్ 84 పరుగులు చేసి ఆ జట్టుకు భారీ స్కోరు అందించారు. ఆపై అనంతపురం జట్టు 35 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 125 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో తౌఫిక్ 33, హస్నిక్‌రెడ్డి 24 పరుగులు చేశారు. కర్నూలు బౌలర్లలో సూర్య, ఖలీద్ మూడు వికెట్లు తీసుకోగా వరుణ్‌కుమార్‌కు 2 వికెట్లు దక్కాయి.

యార్డులో పత్తి చోరీ

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యాపారి జిందే లక్ష్మణ్‌కు చెందిన మూడు క్వింటాళ్ల పత్తి దొంగలపాలైన ఘటన మంగళవారం వెలుగు చూసింది. యార్డులో 60 క్వింటాళ్ల పత్తి నిల్వ చేసి ఉంచినట్లు లక్ష్మణ్ తెలిపారు. వరుసగా సెలవులు రావడంతో.. 18న మార్కెట్ యార్డులో పత్తిని టెండర్ వేయాలని భావించారు. ఇదే అదునుగా నిల్వ చేసిన దాంట్లో మూడు క్వింటాళ్ల పత్తిని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.

నేత్రపర్వం.. బుగ్గరామేశ్వరుడి రథోత్సవం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాల్వబుగ్గలో బుగ్గ రామేశ్వరస్వామి రథోత్సవం మంగళవారం రాత్రి కనులపండువగా సాగింది. అర్చకులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథంపై కొలువుదీర్చారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, తితిదే పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై రథోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నాగిరెడ్డి, ఈవో మద్దిలేటి, ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణ, ఓర్వకల్లు, హుసేనాపురం, నన్నూరు సొసైటీ ఛైర్మన్లు సుధాకరరావు, సుధాకరరెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అశేష భక్తజనం మధ్య సాగుతున్న రథోత్సవం

పులిగట్టు అంజన్నను దర్శించుకున్న కృష్ణమ్మ

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని ఎరిగేరి గ్రామంలో వెలసిన పులిగట్టు ఆంజనేయస్వామి పల్లకోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట నాయకులు రామకృష్ణారెడ్డి, సురేష్‌నాయుడు, టిప్పుసుల్తాన్ తదితరులు ఉన్నారు.

స్వామి దర్శనానికి వస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, రామకృష్ణారెడ్డి తదితరులు

ఆటో బోల్తా.. ఎనిమిది మందికి గాయాలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తాపడి కూలీలకు తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం పత్తికొండ మండలం గుండుతండా సమీపంలో జరిగింది. క్షతగాత్రుల బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గుండుతండా, బుగ్గతండా నుంచి పలువురు వ్యవసాయ కూలీలు మండల పరిధిలోని కొత్తపల్లికి వేరుసెనగ, ఇతర పంట కోత పనులకు ఉదయాన్నే ఆటోలో బయల్దేరారు. పత్తికొండ ప్రధాన రహదారికి చేరే సమయంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న కూలీలు కొందరు రోడ్డుపక్కన పడిపోగా మరికొందరు మహిళలు ఆటోలోనే ఇరుక్కుపోయారు. అటుగా వెళ్తున్న కొందరు గమనించి ఆటోను పైకి లేపి కూలీలను బయటకు తీసి, పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో లలిత, లక్ష్మి, రాజమ్మ, రాజూనాయక్, భాస్కర్‌నాయక్, గోవిందమ్మ, గంగేనాయక్, లలితమ్మ ఉన్నారు. పరిస్థితి విషమంగా ఉన్న నలుగురిని వైద్యుల సూచన మేరకు కర్నూలుకు తరలించారు. సమాచారం అందుకున్న పత్తికొండ సీఐ జయన్న ఆసుపత్రి వద్దకు చేరుకొని ఘటన వివరాలు తెలుసుకొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. అధిక సామర్థ్యంతో ఆటోలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
బళ్ళారి రోడ్ కర్నూలు బ్రాంచ్,
జిల్లా పరిషత్ ఎదురుగా, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్ ప్రక్కన, కర్నూలు -518001

చర / స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన

అనుబంధం- IV-A [నిబంధన 6 (2) & 8 (6)కి చూడండి]
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద చర / స్థిరాస్తులు విక్రయం కొరకు అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/ తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన చర / స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) వారిచే స్వాధీనము చేసుకొనబడిన దిగువ పేర్కొన్న ఖాతాల యొక్క బకాయి సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం సదరు స్థిరాస్తులను "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత: శ్రీమతి రాజ్‌పుత్ భవాని, హామీదారు : శ్రీ రాజ్‌పుత్ గోవర్ధన్ సింగ్,
ఇరువురి నివాసం : 78/8-ఎ-12-2-116సి, మయూరి హోమ్స్, విటల్ నగర్, కొత్త కృష్ణా నగర్, కల్లూరు, కర్నూలు-518003

స్థిరాస్తి వివరములు:
కర్నూలు జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో, వార్డు నెం.78, కొత్త కృష్ణా నగర్, విటల్ నగర్, సర్వే నెం.175, ప్లాటు నెం.6, (అసెస్‌మెంట్ నెం.1016002355)తో తనఖాపెట్టిన అవిభాజ్యపు నివాస ఇంటి డి.నెం.78/8-ఎ-12-2-59. హద్దులు: తూర్పు : ప్లాటు నెం.5లో భవనం, పడమర : ప్లాటు నెం.7 ఉత్తరం : 25 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఇతర ప్లాట్లు. కొలతలు : తూర్పు నుండి పడమర : 34 అ.లు లేదా 10.3632 మీ.లు, ఉత్తరం నుండి దక్షిణం : 40 అ.లు లేదా 12.1920 మీ.లు.

మొత్తం బకాయి, ఇతర ఛార్జీలు కలపకుండా: తేది.20-07-2025 నాటికి రూ.34,94,321/-
ఈ-వేలం తేది మరియు సమయం: 21-03-2026 మ॥ గం.02-00 ల నుండి సా॥ గం.06-00 ల వరకు
రిజర్వు ధర: రూ.72,93,000/- ధరావతు: రూ.7,29,300/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/-
స్వాధీనం యొక్క స్థితి : లాంఛనాత్మక స్వాధీనం
ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం: ముందస్తు అనుమతితో 18-02-2026 నుండి 20-03-2026 వరకు

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm & ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com ను సందర్శించగలరు. ఆసక్తిగల బిడ్డర్లు అధీకృత అధికారి వారిని మొబైల్ నెం.91542 85315 నందు సంప్రదించవచ్చును.

తేది: 17.02.2026, ప్రదేశం : కర్నూలు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం. ✆73821 14647.

JOBS

Wanted Teachers for Reputed Schools in A.P & Telangana, Contact: Sneha Placements Service. Ph: 94402 46409.

Wanted PRO Qualification any Inter/ Degree. Vani Multi Speciality Hospitals, Dhone. ✆ 95155 59593.

కర్నూలు కొరియర్ లాజిస్టిక్ లో పనిచేయుటకు 1 సంవత్సరం అనుభవం ఉన్న కొరియర్ డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: 85558 37909.

త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. ✆ 85209 80099, 85208 74499

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి 10మంది మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్ కావలెను. తేజేశ్వర్‌రెడ్డి సెల్: 62811 96419, 94941 91951.

HKMCFAP కర్నూలు పుల్లూరు స్టేజ్ (అన్నా క్యాంటీన్) ఆఫీసులో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ) & అనుభవం కల్గిన వంట మనిషి కావలెను. ✆ 81214 57873.

Team Leadersగా కర్నూలు, నంద్యాల ఏరియాలలో on role / off role లో M/F కావలెను. PF+ జీతం, Q: డిగ్రీ/ MBA, MCA ✆ 94403 51657.

సిమెంట్ కంపెనీల యందు సెక్యూరిటీ గార్డుగా పనిచేయుటకు వ్యక్తులు కావలెను జీతం 18వేలు, 22వేలు, 25వేలు, 28వేలు మాజీ సైనికులకు 30వేలు ✆ 90521 24024, 94943 64596.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899.

Rize Academy లో జాబ్ కర్నూలులో చేయుటకు టెలీకాలర్స్ కావలెను. అర్హత, అనుభవానికి జీతం ఉండును. సంప్ర: 88864 44720, 79818 86828.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.